# అన్ని వర్గాలు ప్రజలకూ.. 'కూటమి వెన్నుపోటు'!

- రెండేళ్లలో కూటమి ప్రభుత్వం చేసింది శూన్యం
- ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు, భూదందాలు దౌర్జన్యాలు
- పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ
- "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ ను పార్టీ శ్రేణులతో కలిసి ఆవిష్కరించిన అనంత, నరేష్ కుమార్ రెడ్డి
- 'వెన్నుపోటు రెండేళ్లు' సందర్భంగా జూన్ 04వ తేదీ నుండి 12వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలు



**అనంతపురం,జూన్02.అక్షర టైమ్స్:** గత వైయస్సార్ కాంగ్రెస్ పాలన కంటే రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామంటూ ఎన్నికల సమయంలో ప్రజలను నమ్మించి ఓట్లు వేయించుకుని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలకు కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పొడిచిందని అనంతపురం జిల్లా వైయస్సార్ సీపీ అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. మంగళవారం అనంతపురం జిల్లా కేంద్రంలోని వైయస్సార్ సీపీ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ సీపీ శ్రేణులతో కలసి పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి లు "వెన్నుపోటు కు రెండేళ్లు" పోస్టర్లను ఆవిష్కరించారు. సందర్భంగా పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ తో పాటు ఇతర హామీలను అమలు చేయకుండా కేవలం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ రెండేళ్లు కాలయాపన చేసారని విమర్శించారు. అనంతపురం సహా రాష్ట్రంలో ఎక్కడ చూసినా అవినీతి, అక్రమాలు, దౌర్జన్యాలు, భూ ఆక్రమణలే కనిపిస్తున్నాయని మండిపడ్డారు. అభివృద్ధి, సంక్షేమం రెండింటిని విస్మరించి ప్రజలకు వెన్నుపోటు పొడుస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం వెన్నుపోటు పాలనకు నిరసనగా జూన్ 04వ తేదీ నుండి 12వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియజేసారు. పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల్లో చైతన్యం నింపాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
అనంతపురము జిల్లా / శ్రీ సత్యసాయి జిల్లా

## ఆలయ నిర్మాణానికి విరాళాలు



**ధర్మవరం,జూన్02.అక్షర టైమ్స్:** పట్టణంలోని ఎల్పీకే పురంలో నూతనంగా నిర్మిస్తున్న ధన్వంతవరి వైద్య నారాయణ శ్రీ త్యాగరాజ స్వామి ఆలయానికి పట్టణ చేనేత ప్రముఖుడు, టిడిపి నాయకుడు అయిన సంధ్యా రాఘవ తనవంతుగా 50వేల రూపాయల విరాళాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన వంతుగా ఆలయానికి విరాళం ఇవ్వడం జరిగిందని తెలుపుతూ తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. తదుపరి ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సంద రాఘవా కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## జేఈఈ అడ్వాన్స్ లో సత్తా చాటిన ధర్మవరం విద్యార్థి

- ఆల్ ఇండియాలో 2653 ర్యాంకు సాధించిన విజయ్ సాహుల్



**ధర్మవరం,జూన్02.అక్షర టైమ్స్:** ఇటీవల ప్రకటించిన జేఈఈ అడ్వాన్స్ పరీక్ష ఫలితాలలో ధర్మవరం పట్టణానికి చెందిన విజయ్ సాహుల్ ఆల్ ఇండియాలో 2653వ ర్యాంకు సాధించి సత్తా చాటారు. ధర్మవరం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కు చెందిన సన్ కంప్యూటర్ వ్యవస్థాపకులు సూర్యనారాయణ, సునీతల కుమారుడు విజయ్ సాహుల్ విజయవాడలోని నారాయణ కాలేజీలో ప్రత్యేక శిక్షణ పొందినట్లు తల్లిదండ్రులు తెలిపారు. దీంతో జేఈఈ మెయిన్స్ కోసం ప్రత్యేక శిక్షణతో పాటు ప్రతిరోజు 8 గంటల పాటు జేఈఈ మెయిన్స్ కోసం కష్టపడడం జరిగిందని విద్యార్థి విజయ్ సాహుల్ తెలిపారు. దీంతో విద్యార్థి విజయ సాహుల్ ను తల్లిదండ్రులతోపాటు, పలువురు శ్రేయోభిలాషులు స్నేహితులు ప్రత్యేకంగా అభినందించారు.

## సాయిబాబా గుడికి పలువురు విరాళాలు

- కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ సభ్యులు



**ధర్మవరం,జూన్02.అక్షర టైమ్స్:** పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్ లో వెలిసిన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయమునకు పలువురు విరాళాలు ఇచ్చి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయిబాబా సేవా సమితి కమిటీ అధ్యక్షులు సూర్య ప్రకాష్, ఉపాధ్యక్షులు రాంప్రసాద్, కార్యదర్శి కృష్ణమూర్తి, ఉప కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి, ఆలయంలో జరిగే వివిధ పండుగ కార్యక్రమాలకు ఎంతోమంది భక్తాదులు దాతలు ముందుకు రావడం మాకెంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా ధర్మవరం పట్టణానికి చెందిన జె.ఆర్ సిల్క్స్ అధినేత జింక రామాంజనేయులు హనుమాన్ స్వామి కు ప్రతి శనివారము జరిగే కార్యక్రమానికి ప్రసాదము నిమిత్తం ధనవంతుగా 50వేల రూపాయల విరాళాన్ని వారు అందజేశారు. అదేవిధంగా వి. అనురాధ అనే భక్తురాలు ప్రతి నెల అన్నదానం కొరకు 5000 రూపాయలను విరాళంగా ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. తదుపరి కే చిరంజీవి శాశ్వత అన్నదానం కొరకు 50 వేల రూపాయల ఇవ్వడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు వారందరికీ కూడా ఘనంగా సన్మానిస్తూ, వారి పేరిటన ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం దాతలకు వారు కృతజ్ఞతలను తెలియజేశారు.

## పకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించండి



**తాడిమర్రి,జూన్02.అక్షర టైమ్స్:** మండలంలోని 10 రైతు సేవా కేంద్రాల పరిధిలో వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమావేశపరిచి వేసవికాలంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పీఎండిఎస్ విధానాలు మోడల్స్ గురించి రైతులకు తెలియజేసే విధంగా రైతు సమావేశాలు జరిపి అవగాహన కల్పించి పిఎండిఎస్ మోడల్స్ వేయించాలని వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలియజేశారు, అదేవిధంగా ప్రస్తుత వేసవి కాలంలో మట్టి నమూనాలు సేకరణ జరగాలని తెలియజేయడం జరిగింది, మట్టి నమూనాల విశ్లేషణ గురించి రైతులకు అవగాహన కలిగించాలని తెలియజేశారు సాగులో హెక్టార్ కి 200 కిలోల జిప్సం వాడకం జరిపించాలని అదే రకంగా ఎకరాకు 10 కిలోల జింకు సల్ఫేర్ టు వరి సాగులో విధిగా వాడాలని తెలియజేశారు. ఏపీ ఏఐఎంఎస్ రైతుల మొబైల్ యాప్ ను రైతుల ఆండ్రాయిడ్ మొబైల్స్ లో నమోదు చేసి ప్రభుత్వ పథకాలు గురించి ప్రభుత్వ రాయతీలు గురించి విస్తృతమైనటువంటి సమాచారం తెలియజేసి త్వరితగతిన ఈ యాప్ యొక్క నమోదు ప్రక్రియను ఈ వారం రోజుల్లో కంప్లీట్ చేయాలని తెలియజేశారు. కౌలు రైతులకు కౌలు హక్కు చట్టం ద్వారా పత్రాలు పొందిదారులు కూడా ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు రైతులు పొందే వెస్లీపట్నం వారికి కల్పించేలాగా చేయాలని తెలియజేశారు అదేవిధంగా పాడిపంటలు మాసపత్రికను రైతు సోదరులు సంవత్సర చందా చేసుకోవాలి అని తెలియజేశారు ఈ పాడుపంటలు మాసపత్రికలో వ్యవసాయము ఉద్యానవనము పాడి పరిశ్రమ మత్స్య పరిశ్రమ మొదలకు వ్యవసాయ అనుబంధ శాఖల సాంకేతిక సలహాలు రైతుకు పనికొచ్చే విధంగా ప్రతినెల మాసపత్రిక రూపంలో రైతు ముంగిట్లో తేవడం జరుగుతున్నది కాబట్టి విధిగా పాడిపంటల మాసపుత్రికను సంవత్సర చందా రుచులు చెల్లించి చెందాదారులుగా కావాలని తెలియజేశారు ఈ 10 రైతు సేవా కేంద్రాల అధికారులు ప్రకృతి వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారిని వైష్ణవి గౌతమి వ్యవసాయ అధికారితోపాటు పాల్గొన్నారు.

# జేఈఈ అడ్వాన్స్డ్ 2026 ఫలితాల్లో 'తేజ' ప్రభంజనం

- ఆల్ ఇండియా 217వ ర్యాంకుతో జిల్లా ఫస్ట్ సాధించిన వి.అఖిల రెడ్డి
- మెయిన్స్, అడ్వాన్స్డ్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో సత్తా చాటిన విద్యార్థులు
- అనంతపురం జిల్లా కీర్తిని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన తేజ విద్యాసంస్థలు




**అనంతపురం,జూన్02.అక్షర టైమ్స్:** దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జేఈఈ అడ్వాన్స్డ్-2026 ఫలితాల్లో అనంతపురం నగరానికి చెందిన 'తేజ జూనియర్ కళాశాల' సరికొత్త రికార్డులను సృష్టించింది. కళాశాల విద్యార్థిని వి.అఖిల రెడ్డి ఆల్ ఇండియా స్థాయిలో 217వ ర్యాంకు సాధించి, అనంతపురం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచి సంచలనం సృష్టించింది. ఈ ఘన విజయం పట్ల కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

**బాధ్యతను మరింత పెంచిన విజయాలు: డైరెక్టర్ తేజేశ్వర రెడ్డి**

ఈ సందర్భంగా తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. కళాశాల స్థాపించిన మొదటి సంవత్సరం నుంచే వరుసగా ప్రతి ఏటా జేఈఈ మెయిన్స్, అడ్వాన్స్డ్ ఫలితాల్లో జాతీయ స్థాయి ర్యాంకులు సాధిస్తున్నామని, మొన్న ఇంటర్ ఫలితాల్లో స్టేట్ టాప్ ర్యాంకులు, నిన్న జేఈఈ మెయిన్స్, నేడు అడ్వాన్స్డ్ ఫలితాల్లో జాతీయ స్థాయి ర్యాంకులు రావడం మా విద్యాసంస్థల బాధ్యతను మరింత పెంచిందన్నారు. అనంతపురం జిల్లా కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో నిలబెట్టిన మా విద్యార్థులకు, మాపై నమ్మకం ఉంచిన తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలని తెలిపారు. జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో కూడా తమ విద్యార్థులు అద్భుతమైన ర్యాంకులు సాధించారని ఆయన గుర్తుచేశారు.

**మూడేళ్లలోనే చరిత్ర తిరగరాశాం..**

కళాశాల చైర్పర్సన్ ఉమా దేవి మాట్లాడుతూ.. కళాశాల స్థాపించిన కేవలం మూడు సంవత్సరాల కాలంలోనే తమ విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఇంతటి ప్రతిభ చూపడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థుల కఠోర శ్రమ, నిష్ణాతులైన అధ్యాపకుల బోధన వల్లే ఇది సాధ్యమైందని, భవిష్యత్తులో మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. అకడమిక్ డైరెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ.. దశాబ్దాల చరిత్ర, వందలాది బ్రాంచ్‌లు ఉండి, లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేసే పెద్ద సంస్థలు కూడా సాధించలేని అద్భుత ఫలితాలను, తేజ జూనియర్ కళాశాల సాధారణ విద్యార్థులతో, ఒకే చోటు నుండి సాధించి చరిత్రను తిరగరాసిందని కొనియాడారు. మరో అకడమిక్ డైరెక్టర్ ఆదర్శ్ మాట్లాడుతూ.. గత ఏడాది (2025) జేఈఈ అడ్వాన్స్డ్‌లో ఆల్ ఇండియా 81వ ర్యాంక్, మెయిన్స్‌లో 151వ ర్యాంక్, నీట్‌లో 1872వ ర్యాంకులతో ఇప్పటికే పోటీ ప్రపంచంలో అగ్రగామిగా నిలిచామని, ఆ పరంపరను ఈ ఏడాది కూడా కొనసాగించామని తెలిపారు. జేఈఈ మెయిన్స్ ర్యాంకుల వివరాలు : భార్గవి (232), అఖిల (976), అన్వేష్ (4005), జశ్వంత్ నాయక్ (4024), వికాస్ (17998), భరణి (19312), ఇందు వర్ధన్ రెడ్డి (29951), తేజ (34992), నారాయణ రెడ్డి (39664), అరుణ్ కుమార్ (43372), లాలూ ప్రసాద్ నాయక్ (44176). వీరంతా మెరుగైన ర్యాంకులతో అడ్వాన్స్డ్‌కు అర్హత సాధించి నేడు ఘన విజయం సాధించారని పేర్కొన్నారు.

**మిన్నంటిన సంబరాలు విద్యార్థులకు అభినందనలు**

అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను తేజ విద్యాసంస్థల డైరెక్టర్ తేజేశ్వర్ రెడ్డి, చైర్పర్సన్ ఉమాదేవి, సీఈఓ అనిల్ కుమార్, అకడమిక్ డైరెక్టర్లు సాయి చైతన్య, నేత్ర వాణి, అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్లు రాజశేఖర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, ప్రిన్సిపాల్స్ పెద్ది రెడ్డి, వహీద్ ఖాన్, ఫాతిమా, అధ్యాపక బృందం ప్రత్యేకంగా అభినందించారు. తమ పిల్లల విజయాల పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, యాజమాన్య కృషిని కొనియాడారు.

# ఎస్ఐఆర్‌పై అప్రమత్తంగా ఉండండి

- బూత్ లెవల్ ఏజెంట్లకు వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత సూచన
- ఓటు హక్కు పరిరక్షణలో మీ పాత్ర అత్యంత కీలకం
- అర్హులైన ఏ ఒక్కరి ఓటు తొలగించకుండా చూసుకోవాలి
- అధికార పార్టీలు అక్రమాలకు పాల్పడితే సమిష్టిగా అడ్డుకోవాలి
- వైసీపీ జిల్లా కార్యాలయంలో బీఎల్ఏలకు అవగాహన సదస్సు
- సాంకేతిక అంశాలపై అవగాహన కల్పించిన ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ గోపీనాథ్






**అనంతపురం,జూన్02.అక్షర టైమ్స్:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)పై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై బూత్ లెవల్ ఏజెంట్ల (బీఎల్ఏ)కు సాంకేతిక అవగాహన ఉండాలన్నారు. మంగళవారం నగరంలోని హెచ్ఎల్సీ కాలనీలో ఉన్న వైసీపీ జిల్లా కార్యాలయంలో అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని బీఎల్ఏలు, పార్టీ నేతలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి క్షేత్రస్థాయిలో ఎదురయ్యే పరిస్థితులను పార్టీ నియమించిన ఎస్ఐఆర్ కో ఆర్డినేటర్ గోపీనాథ్ వివరించారు. ఓటరు ధృవీకరణ విధానం, కుటుంబ లింకేజీల పరిశీలన, డ్రాఫ్ట్ ఓటరు జాబితా పరిశీలన, క్లెయిమ్స్--అభ్యంతరాల దాఖలు ప్రక్రియ తదితర అంశాలపై సుదీర్ఘంగా తెలియజేశారు. జూన్ 15వ తేదీ నుంచి ప్రారంభమయ్యే ఎస్ఐఆర్ విధానాన్ని వివరించారు. ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఉండేలా చూడటంతో పాటు, ఎలాంటి పొరపాట్లు, అక్రమాలు చోటుచేసుకోకుండా బీఎల్ఏలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.

**ఓటు హక్కు పరిరక్షణలో బీఎల్ఏలు కీలకం : అనంత**

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, ఓటు హక్కు పరిరక్షణలో బీఎల్ఏ (బూత్ లెవల్ ఏజెంట్లు)ల పాత్ర అత్యంత కీలకమని వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో ఉపయోగించే వివిధ రకాల అప్లికేషన్ ఫారాలపై ఏజెంట్లకు పూర్తి పట్టు ఉండాలన్నారు. పార్టీ బూత్ స్థాయిలో బలంగా ఉండటం ఎన్నికల విజయానికి ఎంతో కీలకంగా మారుతుందని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియ కొనసాగినంత కాలం ప్రతి కార్యకర్త బాధ్యతాయుతంగా పనిచేస్తూ ఓటర్లతో నిరంతరం సంబంధాలు కొనసాగించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చూసుకోవాలన్నారు. డివిజన్లు, పంచాయతీ పరిధిలోని నాయకులతో బీఎల్ఏలు సమన్వయం చేసుకుని అందరూ కలిసికట్టుగా పనిచేయాలని తెలిపారు. ప్రభుత్వం తరపున నియమితులయ్యే బీఎల్ఓలతో నిత్యం సమన్వయం చేసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని, ఇలాంటి సమయంలో వైసీపీ మద్దతుదారులు, సానుభూతిపరుల ఓట్లు తొలగించే అవకాశాలు కూడా ఉన్నాయని తెలిపారు. బూత్ స్థాయిలో జరిగే ప్రతి పరిణామాన్ని నిశితంగా పరిశీలించాలని, ఎక్కడా నిర్లక్ష్యానికి చోటివద్దని సూచించారు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో ఓటర్ల తొలగింపు వివాదాస్పదమైన విషయాన్ని గుర్తు చేశారు. ఎస్ఐఆర్ జరిగే సమయంలో అధికారులపై కూడా ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని, ఎక్కడైనా సమస్యలు వస్తే తక్షణం తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా పని చేయాలని తెలిపారు. అర్హత లేని వ్యక్తులు లేదా ఆ ప్రాంతంలో నివసించని వారి పేర్లు ఓటర్ల జాబితాలోకి రాకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. వైసీపీ అనంతపురం నియోజకవర్గ పరిశీలకులు తిప్పేస్వామి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఐడీ కార్డుల వెరిఫికేషన్ వంద శాతం పూర్తయిందని, ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఎస్ఐఆర్ ప్రక్రియ పకడ్బందీగా జరిగేలా చూడాలని సూచించారు.

## డొక్కా సీతమ్మ బడి భోజన పథకాన్ని స్మార్ట్ కు అప్పగించే ప్రతిపాదనను రద్దు చేయాలి

- మధ్యాహ్న భోజన పథకం కార్మికులు యూనియన్



**కళ్యాణదుర్గం,జూన్02.అక్షర టైమ్స్:** కళ్యాణదుర్గం నియోజకవర్గం పరిధిలో గల శెట్టూరు మండలం మధ్యాహ్న భోజన పథక కార్మికులు అధికారులకు వినతి పత్రం అందజేశారు వివరాలకు వెళితే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్మార్ట్ కిచెన్లకు అప్పగించే ప్రతిపాదనను వెంటనే రద్దు చేయాలని, విద్యార్థులకు అందించే మెనూ చార్జీలను పెంచాలని, భోజన పథకం కార్మికుల వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ సెట్టూరు మండల ఎంఈఓ శ్రీధర్, ఏపీఎంఓ వాణిదేవికి మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని స్మార్ట్ కిచెన్ పేరుతో ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రస్తుతం కార్మికులు పాఠశాల ఆవరణలోనే వేడి వేడి భోజనాన్ని తయారు చేసి విద్యార్థులకు అందిస్తున్నారని, స్మార్ట్ కిచెన్ల ద్వారా దూర ప్రాంతాల్లో వండిన ఆహారాన్ని సరఫరా చేస్తే పిల్లలకు నాణ్యమైన, పోషకాహారం అందకపోయే ప్రమాదం ఉందన్నారు. అలాగే నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగినా, విద్యార్థుల భోజనానికి ప్రభుత్వం కేటాయిస్తున్న మెనూ చార్జీలను పెంచడం లేదని విమర్శించారు. మెనూలో మార్పులు చేస్తున్నప్పటికీ వాటికి అనుగుణంగా నిధులు పెంచకపోవడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. అందువల్ల మెనూ చార్జీలను వెంటనే పెంచాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు రోజుకు ఎనిమిది గంటలపాటు శ్రమిస్తున్నప్పటికీ గత ఏడు సంవత్సరాలుగా వేతనాలు పెరగలేదని, కార్మికుల జీవనోపాధి దృష్ట్యా వేతనాలను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం. నాగమణి, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శకుంతల, అచ్యుత్, ఎండీఎం మండల నాయకులు గంగమ్మ, మంజమ్మ, లలిత, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ కోసం దేనికైనా రెడీ

# అంటున్న జనసేన సమన్వయ కర్త వాసగిరి మణికంఠ

**- విమర్శలు చేసే వారికి హెచ్చరిక జారీ**




**గుంతకల్,జూన్02.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** దేశ సమగ్రత కోసం పని చేసే వ్యక్తి డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా గట్టిగా నిలబడే వ్యక్తి. గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి గత కొన్ని రోజులుగా జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్ ను ఉద్దేశిస్తూ ప్రాంతాల మధ్య విద్వేషాలు, కులాల మధ్య వైర్యంయాలు పెడుతున్న తీరును ఖండించేందుకు గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మరియు జనసేన పట్టణ, మండల నాయకులు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎదుగుదలను ఓర్వలేక ఆయనను టార్గెట్ చేస్తూ ఇంత ద్వేషమా, ఇంత పగా, ఇంత అసూయా... తమ రాజకీయ ఎదుగుదలకి అడ్డు వస్తున్నాడని ఒక్క మనిషి మీద ఇంత మంది కలసి ఇలా విషం కక్కడం బహుశా దేశ రాజకీయాలలో ఇదే ఏమో. పవన్ కళ్యాణ్ ను ఒక కులానికి ఆపాదిస్తున్నారు.. డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ వేయిస్తున్న రోడ్డు మీద ఒక్క కులమే నడుస్తున్నదా.పవన్ తీసుకొచ్చిన పర్యావరణ సంస్కరణలు వలన ఒక్క కులమే లాభపడుతుందా? అటవీ శాఖ లో పవన్ తీసుకొచ్చిన పెను మార్పు వలన ఒక్క కులానికే ఉపయోగమా, పంచాయితీ రాజ్ లో తాను తీసుకొచ్చిన విప్లవాత్మక మార్పు ఒక్క కులానికే ఉపయోగమా అని ప్రశ్నించారు...

**ప్రాంతాల విద్వేషం**

ప్రొఫెసర్ నాగేశ్వర రావు తను నోరు జారాడు, క్షమించాలని కోరాడు. అయిపోయింది. కాని దానికి ప్రాంతాన్ని అంటగట్టి పవన్ మీద విద్వేషం. తెలంగాణా లో కొంతమంది వచ్చేసి పవన్ ని తిరగనివ్వము, పవన్ తెలంగాణా కి ద్రోహి అని మొదలెట్టారు. ఎంత దారుణం? తెలంగాణా ప్రజలకి పవన్ ఎన్ని సహాయాలు చేశాడు, మొన్నటికి మొన్న కొండగట్టు దేవాలం అభివృద్ధికి పవన్ చూపించిన చొరవ, వరదల సమయంలో కోటి రూపాయల సహాయం, తెలంగాణ ఏజెన్సీ ఏరియాలో నీటి సమస్యను తీర్చిన విధానం అందరికీ తెలిసిందే. కాని అసలు సంబంధం లేకుండా పవన్ ఫొటో ని చెప్పుతో కొట్టించారు ఒక అనామకులతో. ఇంతకంటే దిగజారుడు రాజకీయం ఏమైనా ఉంటదా వీటిని అసలు రాజకీయం అంటారా ఒక్కడిని ధైర్యం గా ఎదుర్కొనే దమ్ము లేక ఇలా నీచానికి దిగజారాలా? రాజకీయాలలో కొన్ని కుటుంబాలు మాత్రమే ఉండాలా? అదేదో వారి జన్మ హక్కులా ఫీల్ అయిపోయి సామ్యులు ఎవరు వచ్చినా వారిని నాశనం చేసే దాకా నిద్రపోరు. సొంత డబ్బులతో ఎన్నో సేవాకార్యక్రమాలు చేసిన చిరంజీవి రాజకీయ సన్యాసం తీసుకునే దాకా విషం చిమ్ముతానే ఉన్నారు. కానీ ధర్మరాజు లాంటి చిరంజీవి కాదు ఇక్కడ ఉండేది విశ్వ విజేతగా నిలిచే అర్జునుడు లాంటి వ్యక్తి కొణిదల పవన్ కళ్యాణ్ అని ఇంకొక సారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని గట్టిగా హెచ్చరించారు. అలాగే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోసం దేనికైనా రెడీ తెగించి నిలబడతాం. ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ, మండల అధ్యక్షులు చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్, విజయ్, అమర్, గౌస్ పెద్ద ఎత్తున తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు అరికట్టాలి

**- ఎమ్మార్పీ ధర కంటే అధికంగా అమ్మే వారిపై చర్య తీసుకోవాలి**

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడిపత్రి మండలం కమిటీ డిమాండ్**




**తాడిపత్రి/టౌన్,జూన్02. అక్షర టైమ్స్:** మండలంలో దాదాపు 17 గ్రామాల్లో పత్తి పంట సాగు చేయడానికి రైతులు సిద్ధపడినాడు కొన్ని గ్రామాల్లో ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడిపత్రి మండలం కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. పెద్ద పడమల, చిన్న పడమల, కోమలి, కావేటి సముద్రం, పులి పొద్దుటూరు, గంగాదేవి పల్లి, ఇగుడురు, బాపనపల్లి, తిమ్మాపురం, దిగుపల్లి, భోగసముద్రం, అయ్యవారిపల్లి, తిమ్మేపల్లి, వెంకటం పల్లి, కొనుగుంటపల్లి గ్రామాల్లో అనే ఎకరాల్లో సాగు చేయడానికి రైతులు పూర్తిగా సిద్ధమై ఉన్నారు. కానీ ప్రభుత్వం ఇంతవరకు వారికి కావాల్సిన విత్తనాల విషయంలో గాని ఎరువుల విషయంలో కానీ ఏ విధమైన సమాచారం కూడా రైతులు అందజేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న ఎరువులు దుకాణాలకు అమ్మడబోయినట్టుగా కనిపిస్తున్నది వాళ్ళ అమ్మినట్లు ఆడుతున్నారు. కాబట్టి వ్యవసాయ అధికారులు వెంటనే ఈ దుకాణాలపై దాడి చేసి, నకిలీ విత్తనాలు పైన అమ్మేవారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి, లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం విచ్చే రైతులందరికీ కావాల్సిన ఎరువులు ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి రాజారాంరెడ్డి, అధ్యక్షుడు నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు జయశేఖర్ రెడ్డి, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భారత దేశ అంతర్భాగమే..

**- తెలంగాణ రాష్ట్రంలో జనసేన పోటీ చేయడం తథ్యం..**

**- తమ అధినేత పవన్ కళ్యాణ్ ను అడ్డుకోవడం ఎవరి తరం కాదు**

**- జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, ఐడీసీ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్**



**అనంతపురం,జూన్02.అక్షర టైమ్స్:** తెలంగాణ భారతదేశంలో అంతర్భాగమని... జనసేన పార్టీ ఆ రాష్ట్రంలో పోటీ చేయడం తద్యమని.. తమ అధినేత పవన్ కళ్యాణ్ ను అడ్డుకోవడం ఎవరి తరం కాదని అనంతపురం జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పత్తి చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... టిఆర్ఎస్ నుంచి బిఆర్ఎస్ గా మారవచ్చు.. వారు మాత్రం మహారాష్ట్రకు వెళ్లి పోటీ చేయవచ్చు. ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన ప్రియాంక గాంధీ ఇందిరా గాంధీ, రాహుల్ గాంధీ వీరికి ఆరాధ్య దైవం కావచ్చు.. కానీ తెలుగువాడైనా పవన్ కళ్యాణ్ పార్టీ మాత్రం తెలంగాణలో పోటీ చేసేందుకు వీళ్లేదని సో కాల్డ్ తెలంగాణ వాదులు వాపోవడం సిగ్గుచేటు అన్నారు. 2000 మందితో హైదరాబాదులో సమావేశం నిర్వహిస్తామంటేనే కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో కనిపిస్తున్న వణుకు పవన్ కళ్యాణ్ అంటే వారికి ఉన్న భయాన్ని నిరూపిస్తోందన్నారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణలో జనసేన పార్టీ పోటీ చేస్తుందని.. తెలుగు రాష్ట్రాల ప్రజల ఐక్యతను చాటుతూ.. తమ అధినేత పిలుపుమేరకు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోని జనసైనికులు పనిచేస్తారని పత్తి చంద్రశేఖర్ స్పష్టం చేశారు.

## రైతులకు 90%సబ్సిడీతో విత్తనాలు,ఎరువులు పంపిణీ చేయాలి



**పామిడి,జూన్02.అక్షర టైమ్స్:** కరువు కోరల్లో కూరుకపోయిన అనంతపురం జిల్లా వ్యాప్తంగా రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు ఎరువులు పంపిణీ చేయాలని పామిడి మండలం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతు సంఘం నాయకులు మంగళవారం తహసిల్దార్ షర్మిలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ సీనియర్ నాయకుడు అనిమిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం రైతులకు ప్రతి ఏటా దఫా చేస్తూ ఉన్నదని, రెండు సంవత్సరాలుగా వర్షాభావ పరిస్థితుల వల్ల పంటలు సరిగా పండలేదని, కరువుతో రైతాంగం కొట్టుమిట్టులాడుతున్నదని, పంట సాగు చేయడానికి రైతుల దగ్గర డబ్బులు లేక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం రైతులను సబ్సిడీ రూపంలోనైనా ఆదుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆవేదన వ్యక్తపరిచారు. ఎరువులు ఆకాశాన్ని అంటుతున్నాయని, ఇప్పుడున్న ధరల ప్రకారం ఎరువులు విత్తనాలు కొనేస్థితిలో రైతులు లేరని, రైతుల పైన ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా 90% సబ్సిడీతో పంపిణీ చేయగలరని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనిమిరెడ్డి సిపిఎం మండల కార్యదర్శి ఎం మల్లేష్, రైతు సంఘం నాయకులు ముత్యాలు ఓబులేసు బాబా అనిల్ శివ లక్ష్మీనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో ఆ టాటా ఈవీ కారు లాంచ్.. మైలేజ్ విషయంలో నో పోటీ..!

టాటా మోటర్స్ లవర్స్ ఎప్పటినుంచో ఆసక్తి ఎదురుచూస్తున్న ఈవీ ఎస్‌యూవీ హారియర్ గురించి కంపెనీ కీలక ప్రకటన చేసింది. ఈ ఈవీ కారు లాంచ్ తేదీని అధికారంగా ప్రకటించింది. భారతదేశంలో టాటా ఎలక్ట్రిక్ కార్లకు ఉన్న డిమాండ్ నేపథ్యంలో అత్యంత అధునాతన ఫీచర్లతో హారియర్ ఈవీను మార్కెట్‌లోకి లాంచ్ చేస్తామని పేర్కొంది. టాటా హారియర్ ఈవీ ఎస్‌యూవీ కారు జూన్ 3, 2025న ప్రారంభిస్తామని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ ఏడాది జనవరిలో నిర్వహించిన ఇండియా మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ఈ కారును ప్రవేశపెట్టారు. హారియర్ ఈవీ కంపెనీకు సంబంధించిన యాక్టి ఈవీ ప్లస్ ప్లాట్‌ఫారమ్‌పై నిర్మించారు. జాగ్వార్ ల్యాండ్ రోవర్‌తో కలిసి అభివృద్ధి చేసిన ఓమేగా ఆర్కిటెక్చర్ ఆధారంగా ఈ కారు పని చేస్తుంది. ఈ ఎస్‌యూవీ డ్యూయల్ మోటార్ ఆల్-వీల్ డ్రైవ్ సిస్టమ్‌ను పొందుతుంది. హారియర్ ఈవీ దాదాపు 500 ఎన్ఎం టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. ముఖ్యంగా ఈ కారును ఓ సారి ఫుల్‌గా చార్జ్ చేస్తే దాదాపు 500 కిలోమీటర్లు మైలేజ్ ఇస్తుందని కంపెనీ మొబిలిటీ ఎక్స్‌పోలో ప్రకటించింది. అయితే ఈ ఈవీ కారు బ్యాటరీ ప్యాక్‌నుకు సంబంధించిన సమాచారం పూర్తిగా వెల్లడించలేదు.

**ఫీచర్స్‌లో రారాజు**

హారియర్ ఈవీ లుక్ ప్రస్తుత హారియర్ (ఐసీఈ వెర్షన్) లాగానే ఉంటుంది. కానీ ఈవీ వెర్షన్‌కు మాత్రం కొన్ని ప్రత్యేక ఎలిమెంట్స్ జోడించారు. ఈ కారు ముందు భాగంలో పూర్తి వెడల్పుతో డీఆర్ఎల్ స్ట్రిప్‌ను యాడ్ చేశారు. నిలువు స్లాట్‌లతో గ్రిల్, బంపర్‌లు ఆకట్టుకుంటాయి. ఏరో స్టైల్ అల్లాయ్ వీల్స్, ఇంటిగ్రేటెడ్ ఎల్ఈడీ టెయిల్ లైట్ సెటప్, ఈవీ బ్యాడ్జింగ్, డ్యూయల్-టోన్ కలర్ ఆప్షన్ అమితంగా ఆకర్షిస్తున్నాయి. ఇక ఇంటీరియర్ విషయానికి వస్తే ఫ్లోటింగ్ టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఫోర్ స్పోక్ స్టీరింగ్ వీల్, డిజిటల్ ఇన్స్ట్రుమెంట్ క్లస్టర్, ఆర్కేడ్ ఈవీఇంటర్‌ఫేస్‌తో యాప్‌లు, కనెక్టెడ్ కార్ టెక్నాలజీ, వైర్‌లెస్ ఆపిల్ కార్‌ప్లే, ఆండ్రాయిడ్ ఆటో వంటి ఫీచర్లు యూజర్లను ఆకట్టుకుంటాయిన కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. ఈ కారులో ముఖ్యంగా వెంటిలేటెడ్ ఎలక్ట్రిక్ అడ్జస్టబుల్ సీట్లు, ఎలక్ట్రానిక్ పార్కింగ్ బ్రేక్, ఆటో హోల్డ్, పనోరమిక్ సన్‌రూఫ్, జేబీఎల్, సరౌండ్ సౌండ్ సిస్టమ్, లెవల్ 2 అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్, క్లౌడ్ ఆధారిత టెలిమాటిక్స్ వంటి ఫీచర్లు ఈ కారును ఇతర కారు నుంచి ప్రత్యేకంగా నిలుపుతున్నాయి.




**టాటా హారియర్ ఈవీ ధర**

టాటా హారియర్ ఈవీ ధర రూ. 20 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఈవీ ఎస్‌యూవీ మహీంద్రా ఎక్స్‌యూవీ.ఈ9 వంటి ఎలక్ట్రిక్ ఎస్‌యూవీలతో నేరుగా పోటీపడుతుంది. ఇప్పటికే టియాగో ఈవీ, టైగోర్ ఈవీ, పంచ్ ఈవీ, నెక్సాన్ ఈవీ, కర్వ్ ఈవీ వంటి కార్లను రిలీజ్ చేసిన టాటా కంపెనీ ఈవీ కార్ల సరసన హారియర్ ఈవీ చేరనుంది. అలాగే టాటా కంపెనీ త్వరలో సయేరా ఈవీను కూడా ప్రారంభించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

## 4వ తేదిన తాడిమర్రిలోని ఆసుపత్రి లో కంటి వైద్య శిబిరం

**తాడిమర్రి,జూన్02.అక్షర టైమ్స్:** తాడిమర్రి ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్త మని మండలంవైద్యాధికారి హరిత. కంటి వైద్య నిపుణులు ఊరుకుందప్ప తెలిపారు, 4వ తేదీ కంటి పరీక్ష నిర్వహిస్తామని ఎంపిక చేసిన వారికి 5 తేదీన పెనుగొండలో ని నవ్య శ్రీ హాస్పిటల్ లోకంటి ఆపరేషన్లు చేస్తారన్నారు,కావున వచ్చేవారు తల స్నానం చేసి ఒక ప్లేటు ఒక గ్లాసు ఒక దుప్పటి ఒక జత దుస్తులు తీసుకొని రావాలన్నారు ఈ అవకాశాన్ని కంటిచూపు తక్కువగా ఉన్నవారు ఉపయోగించుకోవాలని వారు తెలిపారు,ఆపరేషన్ చేయించుకున్న వారు ఆరవ తేదీన తాడిమర్రి ఆరోగ్య కేంద్రానికి వస్తారన్నారు

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం సమక్షంలో నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌కు హాజరైన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం





**గుంతకల్,జూన్02.అక్షర టైమ్స్:-ప్రతినిధి గుమ్మనూరు హరి:** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు నిర్వహించిన ఎస్ ఐ ఆర్ వర్క్‌షాప్‌కు, నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం పాల్గొని, పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన అంశాలపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి జరిగిన ఈ సమావేశంలో సంస్థాగత వ్యవహారాలు, సభ్యత్వ నమోదు, పార్టీ కార్యక్రమాల ప్రతి నియోజకవర్గం ఎమ్మెల్యేలు పాల్గొని అమలు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం.

## గొడవను ఆపేందుకు వెళ్లిన మహిళపై ముగ్గురి దాడి

**- తలకు తీవ్ర గాయాలు.. ఎం ఎల్ సి నమోదు**

**- ఆయుధాలతో వీరంగం**

**- బాధితురాలి ఫిర్యాదుతో ముగ్గురిపై కేసు రిజిస్టర్**

**- దర్యాప్తు చేపట్టిన పోలీసులు..**





**అనంతపురం,జూన్02.అక్షర టైమ్స్:** అనంతపురం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మున్నా నగర్ లో ఓ మహిళపై జరిగిన దాడి ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబ సభ్యుడికి గాయమైన విషయం తెలుసుకునేందుకు బయటకు వెళ్లిన మహిళపై ముగ్గురు వ్యక్తులు దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి బాధితురాలు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు, ఈ నెల 21వ తేదీన రాత్రి తన చిన్న కుమారుడు 14 సంవత్సరాల బాలుడు తలకు గాయాలతో ఇంటికి రావడంతో ఏమి జరిగిందో తెలుసుకునేందుకు సంఘటన స్థలానికి వెళ్లింది. అక్కడ కొందరి మధ్య గొడవ జరుగుతుండగా పరిస్థితిని తెలుసుకునే ప్రయత్నం చేయగా అంగవైకల్యం కలిగిన షాషావలి, తన అన్న ఖాదర్, అన్నకుమారుడు జిలాన్ ను ఆమె అడ్డుకుని వాగ్వాదానికి దిగినట్లు తెలిపింది. ఈ క్రమంలో ఆ ముగ్గురు చేతిలో ఉన్న వస్తువులతో ఆమె తలపై దాడి చేయడంతో గాయాలయ్యాయని ఫిర్యాదులో పేర్కొంది. దాడిని గమనించిన స్థానికులు వెంటనే జోక్యం చేసుకుని బాధితురాలిని వారి నుంచి రక్షించినట్లు సమాచారం. అనంతరం ఆమె ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందింది.ఆరోగ్యం కుదుటపడిన తర్వాత బాధితురాలు పోలీసులను ఆశ్రయించగా, ఆమె ఫిర్యాదు ఆధారంగా అనంతపురం వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత సెక్షన్ తో పాటు వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెలుగులోకి రావాల్సి ఉంది. తనకున్న అంగవైకల్యాన్ని అడ్డుగా పెట్టుకుని, ఇతరులపై దాడులకు తెగబడుతున్నాడని, వికలాంగుల హక్కుల సంఘం నాయకులు కూడా న్యాయా న్యాయాలను పరిశీలించాలని బాధితులు కోరుతున్నారు. మూడున్నరకు దశాబ్దాలుగా స్థానికంగా ఉన్న ప్రభుత్వ కొళాయిని కూడా సుత్తితో బద్దలు కొట్టడం వంటి సంఘటనలను గమనించాలని, తమకు పోలీసులు రక్షణ కల్పించాలని కోరారు.

## అఖీఖా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్



**పామిడి,జూన్02.అక్షర టైమ్స్:** ఎర్రతిమ్మరాయచెరువు (వైటిచెరువు) గ్రామానికి చెందిన ఖాజామోద్దీన్ ఆహ్వానం మేరకు తన ఇద్దరి మనవళ్ళు అఖీఖా కార్యక్రమనికి మంగళవారం గుంతకల్లు మాజీ శాసనసభ్యులు ఆర్.జితేంద్రగౌడ్, మరియు ఆయన కుటుంబసభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనాథ్ గౌడ్, యువనేత,కౌన్సిలర్ పవన్ గౌడ్, యువనాయకులు అనిల్ గౌడ్,హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమం లో రంగా, బండి లక్ష్మీదేవి, ఎల్లప్ప,పామిడి ఖలీల్, పామిడి నసిర్, పలువురు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో సీఎం సమక్షంలో నిర్వహించిన ఎస్ఐఆర్ వర్క్‌షాప్‌కు హాజరైన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు



**కళ్యాణదుర్గం,జూన్02.అక్షర టైమ్స్:** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నేడు నిర్వహించిన ఎస్ ఐ ఆర్ వర్క్‌షాప్‌కు, నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో అన్ని నియోజకవర్గాల ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం నియోజకవర్గ శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు పాల్గొని, పార్టీ బలోపేతం, సంస్థాగత నిర్మాణం, భవిష్యత్ కార్యాచరణకు సంబంధించిన అంశాలపై నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొన్నారు. పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి జరిగిన ఈ సమావేశంలో సంస్థాగత వ్యవహారాలు, సభ్యత్వ నమోదు, పార్టీ కార్యక్రమాల అమలు తదితర అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం.

## పామిడిలో పరిశుభ్రత పైన ఆకస్మిక తనఖీ చేసిన సిఇఒ



**పామిడి,జూలై02.అక్షర టైమ్స్:** స్థానిక పామిడి పట్టణంలోని 44వ జాతీయ రహదారి ప్రక్కనగల అంబేద్కర్ కాలనీనందు అనంతపురం సిఇఓ విజయలక్ష్మి మంగళవారం పరిశుభ్రతపైన ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.మరియు ఇంటి ఇంటికి పుష్ కాట్ వచ్చి చెత్తను తీసుకొని వెళ్తున్నారా లేదాని కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని ప్రతి వీధిని పరిశీలించడమైనది. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డీప్యూటీ ఎంపీడీఓ (జిఎస్ డబ్ల్యూఎస్) రంగనాయకులు,మరియు పంచాయతీ కార్యదర్శి మునీంద్ర, జూనియర్ అసిస్టెంట్ రవి, పంచాయతీ మేస్త్రీసురేష్, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.